# మెడికల్ కోడింగ్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ ఆగస్టు 7/ అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం రసాయన శాస్త్ర విభా గం ఆధ్వర్యంలో మెడికల్ కోడింగ్ పైన కళా శాలవిద్యార్థులకుఅవగాహనసదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మెడికల్ కోడింగ్ వలన కలిగే లాభాలు దా ని వలన వచ్చే ఉద్యోగ అవకాశాల గురించి వివరంగా తెలిపారు.అనంతరంమెడికల్ కో డింగ్ సిబ్బంది జి అరుణ్ కుమార్, సీనియ ర్ స్పెషలిస్ట్ ట్రైనర్,లాయల్ ఇనిస్టిట్యూట్ హైదరాబాద్ వారు మాట్లాడుతూ మెడికల్ కోడింగ్ తో పాటు మెడికల్ కోడింగ్ ద్వారా ఎలాంటి ఉద్యోగాల అవకాశాలుంటాయో విద్యార్థులకు సూచించారు.మెడికల్ కోడిం గ్ నేర్చుకోవడం ద్వారా కలిగే ఫలితాలను క్లుప్తంగా వివరించి మెడికల్ కోడింగ్ పైన శి క్షణ ఇచ్చి వాళ్లే ఉద్యోగ అవకాశాలు కల్పి స్తారని అన్నారు. సంసన్ అర్వాన్ కంపెనీ మేనేజర్ మాట్లాడుతూ మెడికల్ కోడింగ్ వ ల్లకలిగేస్వదేశ విదేశీ అవకాశాలను వివరిం చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎల్లారెడ్డి,జి ప్రసన్నకుమా ర్ రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ ఎల్లారెడ్డి అభినయ్ ఇంచార్జ్ లయోలా ఇన్స్టిట్యూట్ హైదరా బాద్, ప్రిన్సిపల్ డాక్టర్ ఈ లక్ష్మీనారాయణ తో పాటు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.చంద్ర కాంత్, ఐక్యూ ఏసీ సమన్వయకర్త డాక్టర్ వి శంకరయ్య, టి ఎస్ కే సి సమన్వయకర్త శివకుమార్, సైన్స్ ఇంచార్జ్ డాక్టర్ బి.అరు ణ్ కుమార్, శశిధర్,సీనియర్ ఆధ్యాపకులు ప్రభాకర్ రావు,నాగనిక,ఎస్.చంద్రకాంత్, జి .రాణి,డాక్టర్ సిద్దిరాజు,డాక్టర్ గంగారెడ్డి, డా క్టర్ గోదావరి, రాజు సురేష్ రెడ్డి,సంగీత, స్వ ప్న,మహమూద్, నరేష్, లక్ష్మణ్,వరుణ్ అ ధ్యాపకులు, అధ్యాపకేతర బృందం విద్యా ర్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే మదన్ మోహన్.
- ప్రతిపాదించిన అభివృద్ధి పనులకు సాను కూలంగా స్పందించిన ముఖ్యమంత్రి.



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 7/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి నియోజక వర్గంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినతి పత్రా న్ని అందజేశారు. శుక్రవారం హైదరాబాదు లోని ముఖ్యమంత్రి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి, నియోజకవర్గానికి అ త్యంత కీలకమైన పలు అభివృద్ధి పనుల కు పరిపాలనా ఆమోదం, నిధులు మంజూ రు చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మదన్ మోహన్ కాళేశ్వరం ప్రాజెక్టు 22వ ప్యాకేజీ పనులకు వెంటనే పరిపాల న, ప్రభుత్వ అనుమతులు మంజూరు చే యాలని అలాగేఎల్లారెడ్డి పట్టణంలో నూత న ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయాలని వి జ్ఞప్తి చేశారు.బాన్సువాడ--ఉప్పల్వాయి ప్ర ధాన రహదారిపై సర్వాపూర్--మొండిసడ క్ మధ్య హై లెవల్ బ్రిడ్జి, గాంధారి--తిమ్మా పూర్ మధ్య హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ఆ మోదం ఇవ్వాలని ఈ రెండు వంతెనలు ని ర్మితమైతే వర్షాకాలంలో ప్రజలకు ఎదురవు తున్న ఇబ్బందులు పూర్తిగా తొలగిపోయి, రాకపోకలుసులభతరంఅవుతాయని ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే వివరిం చారు.విద్యా రంగ అభివృద్ధిలో భాగంగా గాంధారి మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళా శాల మంజూరు చేయాలని, లింగంపేట్, స దాశివనగర్, రామారెడ్డి, గాంధారి మండలా ల్లోఎంపీడీవో తహసిల్దార్ కార్యాలయ భవ నాలుశిథిలావస్థకు చేరుకున్నందున ఆయా మండలాల్లోఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ భ వనాల నిర్మాణానికి పరిపాలనా అనుమ తులు ఆమోదం,నిధులుమంజూరు చేయా లని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పం దించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియో జకవర్గ అభివృద్ధికి అవసరమైన అన్ని ప నులకు నిధులు విడుదల చేసి దశలవారీ గా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.ఎ మ్మెల్యే మదన్ మోహన్ సమర్పించిన అ న్ని ప్రతిపాదనలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా పరిశీలించి, నియోజక వర్గ అభివృద్ధికి అవసరమైన అన్ని పనుల కు నిధులు విడుదల చేసి, దశలవారీగా అ మలు చేస్తామని హామీ ఇచ్చారు.ఎల్లారెడ్డి ఎమ్మెల్యేమదన్మోహన్ రావు కృషికి ముఖ్య మంత్రి వెంటనే సానుకూలంగా స్పందించ డం పట్ల నియోజకవర్గ ప్రజలుహర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఏఎస్సై ఉద్యోగన్నతి పొందిన పోలీస్ అధికారులను అభినందించిన సీపీ..



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్ ఆగస్టు 7 (అక్షరం న్యూస్)

వివిధ పోలీస్ స్టేషన్ లలో హెడ్ కానిస్టేబుల్ గా నిరంతరంగా సేవలందించి ఏఎస్సై (అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్) గా ఉద్యోగన్నతి పొందిన 28 మంది పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, అభినందనలు తెలియజేశారు. పదోన్నతి పొందిన వారు భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, మహబూబాబాద్ జిల్లా కు బదిలీపై వెళ్ళనున్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగుతోనే రైతులకు భరోసా

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటల మార్పిడి విధానం పై దృష్టి పెట్టాలి..
- వనమహోత్సవం, చేయూత పెన్షన్లు, యూనిఫాం కుట్టు పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలి..
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి..



ఖమ్మం జిల్లా /ఖమ్మం టౌన్ ఆగస్టు 7 (అక్షరం న్యూస్)

రాష్ట్రంలో రానున్న రోజుల్లో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశాలు ఉన్నందున రైతులను నీటి అవసరం అధికంగా ఉండే వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లించాలని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, యువజన సేవల శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీజనల్ పరిస్థితులు, వ్యవసాయం, మండల ప్రజావాణి, వనమహోత్సవం, రేషన్ కార్డుల పంపిణీ, చేయూత పెన్షన్లు, పాఠశాల యూనిఫాంల కుట్టు పనుల పురోగతిని సమీక్షించారు. ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఎల్ నినో ప్రభావం తో పంట మార్పిడి విధానాల వల్ల రైతులు నష్టపోకుండా ఉంటారని, రైతులు ప్రత్యామ్నాయ సాగు విధానాలు పాటించేలా ప్రోత్సహించాలని తెలిపారు. భూగర్భ జలాలు పెంపొందించేందుకు చేపట్టిన పంట కుంటలు, బోర్ రీచార్జ్, సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మంచి వాతావరణంలో, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి చౌక ధరల దుకాణం పరిధిలో కార్డుల సంఖ్య, లబ్ధిదారుల వివరాలు, పంపిణీ తేదీ, సమయం, వేదిక, డీలర్ల వివరాలతో ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి పంపిణీ కేంద్రానికి ఒక బాధ్యత గల అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, తదితర మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. లబ్ధిదారుల సౌకర్యార్థం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని సూచించారు.

తహసీల్దార్లు, పౌరసరఫరాల అధికారులు, వైద్యాధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పెన్షన్ దరఖాస్తుల స్వీకరణలో కూడా ప్రజలు ఒకేచోట అధిక సంఖ్యలో చేరకుండా గ్రామపంచాయతీ స్థాయిలో ప్రణాళికాబద్ధంగా దరఖాస్తులు స్వీకరించే విధానాన్ని అమలు చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సులభంగా సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రస్తుత వర్షపాత పరిస్థితులు, చెరువులు, రిజర్వాయర్లలో నీటి నిల్వలు, ఆయకట్టు సాగు, తాగునీటి అవసరాలపై కూడా సమగ్రంగా చర్చించారు. జిల్లాలోని మేజర్, మీడియం, మైనర్ చెరువుల నీటి నిల్వలపై పూర్తి సమాచారాన్ని సిద్ధం చేసి, అందుబాటులో ఉన్న నీటిని అత్యంత పొదుపుగా వినియోగించేలా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. గ్రామాలలోని చెరువుల్లో నీటిని తాగునీరు, పశువుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని శాస్త్రీయంగా వినియోగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి, అనంతరం మీడియా సమావేశం ఏర్పాటు చేసి నీటి వినియోగంపై ప్రజలకు స్పష్టమైన సందేశం అందించాలని సూచించారు.రైతులకు అందుబాటులో ఉన్న నీటి వివరాలు తెలిపేందుకు గ్రామీణ స్థాయిలో ఇరిగేషన్ అడ్వైజరీ సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో పెద్ద ఎత్తున రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వామ్యం చేయాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమాలను మరింత వేగవంతం చేసి, నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా చర్యలు చేపట్టాలని, వ్యవసాయ శాఖ రైతులకు పంటల నిర్వహణ, నీటి వినియోగం, ప్రత్యామ్నాయ సాగు విధానాలపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్వో శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, డిఆర్డీఏ శ్రీరాం, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి మనోహర్, నీటిపారుదల శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పంచాయితీ రాజ్ డిప్యూటీ కమిషనర్ విద్యాలత ఆకస్మిక తనిఖీ..




ఖమ్మం జిల్లా తల్లాడ టౌన్ ఆగస్టు 7 (అక్షరం న్యూస్)

తల్లాడ నందు పంచాయితీ రాజ్ డిప్యూటీ కమిషనర్ విద్యాలత ఆకస్మిక తనిఖీ శుక్రవారం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీధర్ రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యదర్శుల సమీక్ష సమావేశంలో డిప్యూటీ కమిషనర్ విద్యాలతమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు జలసిరి కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీలో ఈ నెల 12వ తేదీ లోపు కనీసం 20 పంట కుంటలు గుర్తించి వీలైనంత త్వరగా పరిపాలన మంజూరి పొంది వర్ష భావం వలన వ్యవసాయ పనులు సరిగా జరగనందున ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలని ఆదేశించారు. మండలంలో ఇప్పటికీ 76 పంట కుంటలు గుర్తించటం జరిగిందన్నారు. లక్ష్యం మేరకు ప్రతి గ్రామపంచాయతీలో 20 పంట కుంటలు గుర్తించి ఈనెల 12వ తేదీ లోపు జిల్లా కలెక్టర్ కి ప్రతిపాదనలు పంపాలని సూచించారు .ఈ విషయంలో ఏ. ఈ. ఓ లు, పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు ,మహిళా సంఘ నాయకులు కలిసి పనిచేయాలని ఆదేశించారు.అదేవిధంగా 14వ తేదీ లోపు అన్ని గ్రామ పంచాయతీలు సమగ్ర అభివృద్ధి ప్రణాళికసిద్ధం చేసి కంప్యూటరీ కరణ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏ.పీ.డీ చలపతి , కల్లూరుడి ఎల్ పి ఓ గుంటూరు విజయలక్ష్మీ, అదనపు పీ.డీ శిరీష , ఏనుకూరు యం.పి.డి.ఓ.భాగ్యశ్రీ , ఎంపీవో తల్లాడ

హరికృష్ణ ఓ ఏనుకూరు జి వి ఎస్ నారాయణ , ఎస్.బీ.ఎం డీ.పీ.ఎం అనూప్ , మండల పరిషత్ కార్యాలయ సూరరిండెంట్ వాణిశ్రీ , సిబ్బంది మరియు తల్లాడ మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# 13వ వార్డులో ప్రజల సమస్యలే పరిష్కారంగా విస్తృతంగా పర్యటించినమున్సిపల్ కౌన్సిలర్ ముళ్ళ పాటి విజయలక్ష్మి, మునిసిపల్ తొలి వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు




ఖమ్మం జిల్లా/ వైరా టౌన్ ఆగస్టు 7 (అక్షరం న్యూస్)

13వ వార్డులో రాత్రి కురిసిన అకాల వర్షానికి జరిగిన నష్టాన్ని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిశీలించడం కోసం శుక్రవారం ముళ్ళపాటి విజయ సీతారాములు వార్డులో నీళ్లు ఆగిన ప్రదేశాలను పరిశీలించి మున్సిపాలిటీ సిబ్బందితో పూడుకపోయిన నాళాలను మొత్తం క్లీన్ చేయించడం జరిగింది. వార్డు మొత్తం కలియతిరిగి వార్డు మొత్తం శుభ్రం చేయించడం జరిగింది ...... వీరి వెంట బాడిషా రవి రాచకొండ సాయి షేక్ బాబా రమేష్ బాడిషా సత్యానందం రమణయ్య తోట రమేష్ రమ తోట మంజుల మరియు వార్డు ప్రజలు ఉన్నారు .

# యువ న్యాయవాదుల సంక్షేమంపై కేంద్రాన్ని నిలదీసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి..

- జూనియర్ న్యాయవాదులకు నెలవారీ
- స్టైపెండ్, సంక్షేమంపై లోక్‌సభలో ప్రశ్నలు
- పట్టణ ప్రాంతాల్లో రూ.20 వేలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.15 వేలు స్టైపెండ్‌ను బీసీఐ సిఫారసు చేసినట్లు కేంద్రం వెల్లడి..



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్ ఆగస్టు 7 (అక్షరం న్యూస్)

న్యూ ఢిల్లీ: దేశవ్యాప్తంగా తొలి దశలో ప్రాక్టీస్ చేస్తున్న యువ న్యాయవాదులు ఎదుర్కొంటున్న ఆర్థిక, వృత్తిపరమైన ఇబ్బందులపై ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జూనియర్ న్యాయవాదులకు నెలవారీ స్టైపెండ్, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, విద్యా రుణాలు, న్యాయ సహాయ ప్రోత్సాహకాలు, సామాజిక భద్రత వంటి అంశాలపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వివరాలను కోరారు.ఈ ప్రశ్నలకు కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

## స్టైపెండ్‌పై బీసీఐ సిఫారసు..

యువ న్యాయవాదులు ఎదుర్కొంటున్న ఆర్థిక, వృత్తిపరమైన సమస్యలను ప్రభుత్వం గుర్తించిందని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) 2024 అక్టోబర్ 15న జారీ చేసిన సర్క్యులర్‌లో జూనియర్ న్యాయవాదులకు కనీస నెలవారీ స్టైపెండ్‌ను సిఫారసు చేసినట్లు వెల్లడించారు. పట్టణ ప్రాంతాల్లో పనిచేసే జూనియర్ న్యాయవాదులకు రూ.20 వేలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.15 వేల చొప్పున, సాధారణంగా కనీసం మూడు సంవత్సరాల పాటు చెల్లించాలని సూచించినట్లు పేర్కొన్నారు.

## జాతీయ సంక్షేమ విధానంపై ప్రతిపాదన లేదు..

న్యాయవాదుల సంక్షేమం, సామాజిక భద్రత, పదవీ విరమణ ప్రయోజనాల కోసం ప్రత్యేక జాతీయ విధానాన్ని తీసుకురావాలనే ప్రతిపాదన ప్రస్తుతం పరిశీలనలో లేదని కేంద్రం స్పష్టం చేసింది.

## రాష్ట్ర బార్ కౌన్సిళ్లకే సంక్షేమ బాధ్యత..

అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండ్ చట్టం--2001 ప్రకారం న్యాయవాదుల సంక్షేమం రాష్ట్ర బార్ కౌన్సిళ్ల పరిధిలోనే ఉంటుందని కేంద్ర మంత్రి వివరించారు. రాష్ట్ర అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండ్‌ల ద్వారా న్యాయవాదులకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు, ప్రస్తుతం అమల్లో ఉన్న అడ్వకేట్స్ చట్టం--1961లోని నిబంధనల ప్రకారం రాష్ట్ర బార్ కౌన్సిళ్లు, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అవసరమైన సంక్షేమ పథకాలు అమలు చేయడానికి, నిధులు ఏర్పాటు చేయడానికి అధికారాలు కలిగి ఉన్నాయని వివరించారు.

## జూనియర్ కళాశాల అభివృద్ధికి రూ.5 లక్షలు

• విద్యార్థులకు మెరుగైన వసతులే లక్ష్యం.. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



భద్రాద్రి కొత్తగూడెం /అశ్వారావుపేట /ఆగస్టు 7/అక్షరం న్యూస్ :-అశ్వారావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ రూ.5 లక్షల నిధులను కేటాయించారు. కళాశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యా, మౌలిక వసతులు కల్పించే లక్ష్యంతో ఈ నిధులను వెచ్చించనున్నారు. ఇందులో భాగంగా స్టేజ్ నిర్మాణం, స్టడీ అవర్స్‌కు అవసరమైన ఏర్పాట్లు, ఫ్లోరింగ్ పనులు, ఆర్‌ఓ ప్లాంట్ మరమ్మతులు తదితర అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ పనులకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శంకుస్థాపన చేశారు.

### విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలి

ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అవసరమైన అన్ని మౌలిక వసతులను దశలవారీగా కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణ, అంకితభావంతో చదువుపై దృష్టి సారించి, ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

### వాకింగ్ ట్రాక్, జిమ్ ఏర్పాటు

విద్యార్థుల శారీరక దారుఢ్యం, సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని కళాశాల ప్రాంగణంలో వాకింగ్ ట్రాక్‌తో పాటు జిమ్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. విద్యతో పాటు విద్యార్థుల శారీరక ఆరోగ్యం, క్రీడా సామర్థ్యాల అభివృద్ధికి అవసరమైన వసతులు కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.

### కళాశాల అభివృద్ధికి నిరంతర సహకారం

విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, వార్డు కౌన్సిలర్ మహేష్, కళాశాల ప్రిన్సిపాల్ అల్లు అనిత, అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## చింతలపాడు-2లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / ములకలపల్లి/ ఆగస్టు 7 / అక్షరం న్యూస్ -:

ములకలపల్లి మండల పరిధిలోని చింతలపాడు-2 (ధర్మానునగర్) గ్రామంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన అవగాహన సదస్సులో స్థానిక సర్పంచ్ కుంజ రవి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బిడ్డ పుట్టిన వెంటనే ఇచ్చే ముర్రుపాలు పసికందులకు మొదటి టీకా వంటివని, అవి బిడ్డకు ఎంతో రక్షణనిస్తాయని ఆయన పేర్కొన్నారు. తల్లిపాలు బిడ్డ భవిష్యత్తుకు ఆరోగ్య ప్రదాయినులని, ఆరు నెలల వయస్సు వరకు శిశువులకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలని సూచించారు. గ్రామంలోని గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అంగన్‌వాడీ సిబ్బంది నిరంతరం అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ వి లలిత అంగన్‌వాడీ టీచర్లు వై. సుజాత, సునీత, లక్ష్మి, శారద, సావిత్రి, తులసి, సరస్వతిలతో పాటు గర్భిణులు, బాలింతలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాఫీ తాగితే లివర్ క్యాన్సర్ దూరమవుతుందా?

క్రమం తప్పకుండా కాఫీ తాగడం వల్ల శరీరానికి కొన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉండొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా కాఫీ తాగడం వల్ల కాలేయం (లివర్) ఆరోగ్యం మెరుగుపడే అవకాశం ఉందని కొన్ని పరిశోధనలు సూచిస్తున్నాయి. చాలా మందికి ఉదయం లేవగానే కాఫీ తాగే అలవాటు ఉంటుంది. కాఫీ తాగడం వల్ల ఉత్సాహం కలగడంతో పాటూ ఏకాగ్రత కూడా పెరుగుతుంది. అంతేకాకుండా, శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాల్లో ఒకటైన లివర్‌ను రక్షించడంలో కూడా కాఫీ కొంతవరకు సహాయపడవచ్చని పరిశోధకులు చెబుతున్నారు.

పరిశోధనలు ఏం చెబుతున్నాయి?

నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ చేసిన ఒక అధ్యయనం ప్రకారం, రోజుకు రెండు కప్పుల వరకు కాఫీ తాగే వారిలో సాధారణంగా కనిపించే కాలేయ క్యాన్సర్ హెపాటోసెల్యులర్ కార్సినోమా వచ్చే ప్రమాదం దాదాపు 35 శాతం వరకు తగ్గే అవకాశం ఉందని తేలింది. ఈ పరిశోధనలో మద్యం సేవించడం, హెపటైటిస్ ఇన్ఫెక్షన్, అలాగే బాడీ మాస్ ఇండెక్స్ వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకున్న తర్వాత ఈ ఫలితాలు వచ్చినట్లు నిపుణులు తెలిపారు.

కాఫీ ఎలా సహాయపడుతుంది?

కాఫీ కేవలం కెఫిన్ ఉన్న పానీయం మాత్రమే కాదు. ఇందులో పాలీఫెనాల్స్, డైటర్పెన్స్, యాంటీఆక్సిడెంట్లు వంటి శరీరానికి ఉపయోగకరమైన వందలాది సమ్మేళనాలు ఉంటాయి.

# బాలల కోసం ప్రత్యేక గ్రామసభ





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/

ములకలపల్లి / ఆగస్టు 7 / అక్షరం న్యూస్-;

ములకలపల్లి మండలం జగన్నాధపురం లో సర్పంచ్ కుంజ వినోద్ అధ్యక్షతన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం బాలసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు బోధనా తీరు సిబ్బంది కొరత, తాగునీటి సమస్యలు ఇతర అంశాలపై విద్యార్థుల నుండి వినతులను స్వీకరించారు. పాఠశాల ముగిసిన అనంతరం రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని విద్యార్థులు సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించినటువంటి సర్పంచ్ వినోద్, ములకలపల్లి ఎస్సై మధుప్రసాద్ తో సెల్ ఫోన్ లో మాట్లాడి రాత్రి సమయంలో పాఠశాల వద్ద పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుంటూ సమస్యలను గుర్తించడం, వాటి పరిష్కారాల కోసం గ్రామసభ దృష్టికి తీసుకురావడం అభినందనీయం అన్నారు. విద్యార్థులకు గుర్తించినటువంటి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఇకపై పంచాయతీలు నిర్వహించే గ్రామ సభలో విద్యార్థులు కూడా పాల్గొనాలని తెలియజేశారు. గ్రామస్థాయిలో ఉన్నటువంటి సమస్యలను కూడా గుర్తించి తన దృష్టికి తీసుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాధవి, పంచాయతీ కార్యదర్శి సురేష్, పాఠశాల హెచ్‌ఎం, వెంకట నరసమ్మ ఉపాధ్యాయులు సిహెచ్ రామాచారి కురం రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా పూనెం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డా... మట్టి రోడ్డా





**•నరకప్రాయంగా మారిన ప్రయాణం.**

**•కంటికి కనిపించని పంచాయతీ రోడ్డు.**


**•సొంత ఆఫీసు ముందే ఉన్నా స్పందించని అధికారులు.**

**•చాపరాలపల్లిలో వాహనదారులు, పాదచారుల తీవ్ర అవస్థలు.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / ములకలపల్లి/ ఆగస్టు 7/ అక్షరం న్యూస్ -:

ములకలపల్లి మండల పరిధిలోని చాపరాలపల్లి గ్రామ పంచాయతీ కేంద్రంలో రహదారుల పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైంది. చాపరాలపల్లి గ్రామంలోని ప్రధాన వీధిలో ఇది సిసి రోడ్డో లేక కేవలం మట్టి రోడ్డో అర్థం కాని స్థితిలో అధ్వానంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు రహదారి అంతా బురదమయమై, నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గుంతలమయంగా మారిన ఈ దారిలో ద్విచక్ర వాహనాలు జారిపడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, వృద్ధులు అడుగు బయటపెట్టాలంటేనే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. తక్షణమే స్పందించాలి:రహదారిపై పేరుకుపోయిన బురదను తొలగించి, నడవడానికి వీలుగా తక్షణమే మరమ్మతులు చేపట్టాలి. నిత్యం రాకపోకలు సాగించే ఈ రోడ్డుకు శాశ్వత పరిష్కారంగా సీసీ రోడ్డు పై ఉన్న బురదను తొలగించాలని గ్రామస్థులు సమస్య తీవ్రతను గుర్తించి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి చాపరాలపల్లిలో రహదారి పరిస్థితిని మెరుగుపరచాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# అక్షరం వార్తకు స్పందన





**•భారీ ప్రమాదకర బుంగకు మరమ్మతులు.**

**• స్పందించిన సర్పంచ్ మడకం విజయ.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ ఆగస్టు 7/ అక్షరం న్యూస్:

ములకలపల్లి మండలం, రాచన్నగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని కొత్త జిన్నేలగూడెం గ్రామ శివారులో గత కొన్నాళ్లుగా వాహనదారులను, ప్రయాణికులను తీవ్ర భయాందోళనలకు గురిచేసిన భారీ బుంగ సమస్యకు పరిష్కారం లభించింది. ఈ మేరకు "పొంచి ఉన్న ప్రమాదం ఆదమరిచారో అంతే సంగతి" అనే శీర్షికతో 'అక్షరం న్యూస్'లో వచ్చిన కథనానికి సత్వర స్పందన లభించింది.?కొత్త జిన్నేలగూడెం మోరీ వద్ద రహదారి మధ్యలో ఏర్పడిన భారీ గుంత కారణంగా ద్విచక్ర వాహనదారులు నిత్యం




ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రి సమయాల్లో గుంతను గమనించక పలువురు పడిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రాణనష్టం జరగకముందే స్పందించాలని కోరుతూ 'అక్షరం న్యూస్' కథనాన్ని ప్రచురించింది.?దీనిపై కొత్త జిన్నేలగూడెం సర్పంచ్ మడకం విజయ సానుకూలంగా స్పందించారు. వెంటనే తన పర్యవేక్షణలో మరమ్మతు పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. గుంతను పూడ్చివేసి రహదారిని పునరుద్ధరించడంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. సకాలంలో స్పందించి బాధ్యతాయుతంగా వ్యవహరించిన సర్పంచ్ మడకం విజయను గ్రామస్తులు, వాహనదారులు అభినందించారు.

## 30వ సారి రక్త దానం చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 7/ అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి పట్టణానికి చెంది న పరుష వెంకటరమణ జిల్లాపరిషత్ ఉన్న త పాఠశాల గండిమాసానిపేట్ లో ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూనే సమాజ సేవలో భాగంగా 30వ సారి రక్తదా నం చేసి ఎందరో రక్త దాతలకు స్ఫూర్తిగా నిలిచాడు.ప్రతి మూడు నెలలకు ఒక సారి తనే కాకుండా తన ఇద్దరు కుమారులతో రక్త దానం చేయించి ఆపదలో ఉన్న ఎంతో మంది అనారోగ్యులకు ఆపద్భాందవుడిలా నిలవడం గొప్ప విషయమని రక్త దాన శిబి రానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన టి నాగరాణి జిల్లా సివిల్ కోర్టు జడ్జి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కా మారెడ్డి రక్తదాతల సమూహ వ్యవస్థాపకు లు డాక్టర్ బాలు,రక్తదాతలసమూహ అధ్య క్షుడు జమీల్ అహ్మద్ , డాక్టర్ పుట్ల అనిల్ కుమార్ ప్రధాన కార్యదర్శి,ఎర్రం చంద్ర శేఖ ర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 10న కరీంనగర్‌లో జరిగే జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

•సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, రాము



కరీంనగర్/ఇల్లందకుంట/ఆగస్టు 07/అక్షరం న్యూస్:

ఏఐకేఎస్, సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా ఈ నెల 10న కరీంనగర్‌లో నిర్వహించనున్న జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం రోజున ఇల్లందకుంట మండల కేంద్రంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీల హక్కులను కాలరాస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు.వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే విద్యుత్ సంస్కరణలను వెంటనే ఉపసంహరించుకోవాలని, కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, రైతులు, వ్యవసాయ కూలీల జీవనోపాధిని దెబ్బతీసే చట్టాలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాల కారణంగా రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని, కార్మికులు ఉపాధి భద్రత కోల్పోతున్నారని, వ్యవసాయ కూలీలు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10న కరీంనగర్‌లో జరిగే జైలు భరో కార్యక్రమంలో రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు భారీ సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక పంపాలని నాయకులు పిలుపునిచ్చారు. కొత్తూరు మల్లయ్య, కండే రాజయ్య, నరేష్, తిరుపతి, రమేష్, పాల్గొన్నారు.

## వైరా మున్సిపాలిటీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా

•మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ

• ఆరో వార్డులో అభివృద్ధి పనులు పరిశీలన ..



ఖమ్మం జిల్లా/ వైరా టౌన్ ఆగస్టు 7 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో వైరా మున్సిపాలిటీలో అభివృద్ధి పనులువేగంగాకొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ 6వ వార్డులో మున్సిపల్ నిధులతో చేపడుతున్న సుమారు రూ.1 కోటి వ్యయంతో నిర్మిస్తున్న సైడ్ డ్రైనేజ్ పనులకు కొలతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కాపు చంద్రకళ మాట్లాడుతూ 20 వార్డుల్లో కూడా 20 కోట్లతో అభివృద్ధి పనులకుశ్రీకారశీచుడుతున్నామని అందులో భాగంగా ప్రతి వార్డులో డ్రైనేజీ వ్యవస్థ రోడ్లు కు ఎస్టిమేషన్ జరగబోతున్నాయని వైరా మున్సిపాలిటీని అభివృద్ధి పదంలో నడిపించటమే ముఖ్య ఉద్దేశమని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా డాక్టర్స్ సెల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, పారుపల్లి కృష్ణారావు, లగడపాటి ప్రభాకర్ రావు, తోటకూర శ్రీకాంత్, గౌరవరపు జగదీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు స్థానికులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ చేనేత దినోత్సవం



కరీంనగర్ /హుజురాబాద్/ఆగస్టు 07/అక్షరం న్యూస్:

అంతర్జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బీసీ జాతీయ సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజక వర్గం మహిళా జనరల్ సెక్రెటరీ దేవసానిప్రియదర్శిని ఆధ్వర్యంలో బోర్నపల్లి గ్రామంలోని వార్డు కార్యాలయంలో మహిళ చేనేత కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా పాల్గొన్న బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, సందేల వెంకన్న మాట్లాడుతూ, చేనేత దినోత్సవం సందర్భంగా దేవసాని ప్రియదర్శిని మహిళా చేనేత కార్మికులను సన్మానించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో ఇలాంటి సామాజికపరమైనటువంటి కార్యక్రమాలను మరెన్నో చేపట్టి మంచి పేరును తెచ్చు కోవాలని ఆకాంక్షించినారు. ఆనాటి నుండి ఈనాటి వరకు భారతదేశంలోని సంస్కృతి సంప్రదాయాలకు చేనేత హస్తకళ నిలువుటద్దా నికి నిదర్శనమే కాకుండా సమాజంలోని అన్ని వృత్తుల కన్నా ఈ వృత్తి కార్మికులకు ఉన్నతమైన స్థానం ఉందని అభిప్రాయపడినారు.ఇంతటి గొప్ప పేరున్న చేనేత హస్త కళా కార్మికులు ఈనాటికి కూడా కూడు గూడు నీడకు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండడం పట్ల తమ ఆవేదన వ్యక్తం చేసినారు. చేనేత కార్పొరేషన్ ద్వారా ఒక ప్రత్యేక ప్యాకేజీ రూపంలో చేనేత కార్మికులకు నేతన్న హస్తం భీమా సౌకర్యంతో పాటు దారిద్ర జీవితాన్ని అనుభవిస్తున్న చేనేత కార్మికులను దృష్టిలో ఉంచు కొని వివిధ సంక్షేమ పథకాల రూపంలో అర్హులైన చేనేత కార్మికులను ఆర్థికంగా ఆదుకోవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైనఉందని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత కార్మిక నాయకులు చేయి చేయి కలిపి ఐకమత్యంతో ముందుకు కదలి చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం పట్ల పోరాడ వలసిన అవసరం ఉందని చేనేత నాయకులకు ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో చిలకామారి శ్రీనివాస్, సంగం సత్యనారాయణ, ఇప్పకాయల సాగర్, కొలిపాక క్రాంతికుమార్, (కెఆర్) బిక్షపతి, బింగి రాణి, బోర్నపల్లి గ్రామ మహిళలు, అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, అసుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్



ఖమ్మం జిల్లా/వైరా టౌన్ ఆగస్టు 7 (అక్షరం న్యూస్)

తిరుపతి తిరుమల దేవస్థానాన్ని కాలినడకన చేరుకుని శ్రీ వెంకటేశ్వర స్వామివారిని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.



ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి లలిత, కుమార్తెలు గాయత్రి, చందనతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదేవిధంగా సుడా చైర్మన్ శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తన సతీమణి శ్రీమతి ఇందుమతి తో కలిసి శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని, రైతులు, విద్యార్థులు, యువత, మహిళలు సుభిక్షంగా జీవించాలని శ్రీ వెంకటేశ్వర స్వామివారిని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు తెలిపారు.అలాగే వైరా నియోజకవర్గ ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి కోసం మరింత సేవ చేసే శక్తి, అవకాశాన్ని ప్రసాదించాలని స్వామివారిని వేడుకున్నామని పేర్కొన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ, ప్రజల ఆశీర్వాదాలు, సహకారంతో వైరా నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం అంకితభావంతో కృషి చేస్తామని తెలిపారు.

## మోడల్ స్కూల్‌లో సాంఘిక ఆధ్యాపకుల ఆధ్వర్యంలో ఘనంగా మాక్ ఎలక్షన్






ఖమ్మం జిల్లా/ సత్తుపల్లి ఆగస్టు 7( అక్షరం న్యూస్)

పెనుబల్లి టేకులపల్లి మండల పరిధిలోని మోడల్ స్కూల్‌లో సాంఘిక అధ్యాపకుల ఆధ్వర్యంలో "మాక్ ఎలక్షన్" ఘనంగా నిర్వహించారు. స్కూల్ హెడ్ బాయ్, హెడ్ గర్ల్ కొరకు నమూనా ఎన్నికల నిర్వహణ చేయడం జరిగింది. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ స్ఫూర్తిని విద్యార్థులకు తెలియజేయడం, ప్రాక్టికల్ అనుభవం పెంపొందించడం జరిగింది. అనంతరం ఎన్నికల ఫలితాలు కూడా ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని సివిక్స్ అధ్యాపకులు శ్రీ రాంప్రసాద్ కామర్స్ అధ్యాపకులు శ్రీమతి నాగమణి, ఎకనామిక్స్ అధ్యాపకులు శ్రీమతి శ్రీదేవి, సోషల్ ఉపాధ్యాయులు రాంబాబులుతదితరులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ టి.బి. రూపస్ మార్గదర్శనం చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.





# జమ్మికుంట పత్తి మార్కెట్ యార్డుకు మూడు రోజులు సెలవులు




- **మార్కెట్ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న - సదానందం**

కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 07/అక్షరం న్యూస్:

జమ్మికుంట పత్తి మార్కెట్ యార్డ్ కు మూడు రోజులు సెలవులు ప్రకటిస్తున్న జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ శనివారం, ఆది వారాలు సాధారణ సెలవులు ఉండగా సోమవారం రోజున ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర సందర్భంగా ప్రభుత్వం సెలవు ప్రకటించిందని రైతులు ఎవరు కూడా మార్కెట్ యార్డ్ కు వ్యవసాయ ఉత్పత్తులను తీసుకురావద్దని సూచించారు. మంగళవారం రోజున తిరిగి క్రయవిక్రయాలు కొనసాగుతాయని చైర్మన్ తెలిపారు.

# అందరి భాగస్వామ్యంతోనే ఆదర్శ గ్రామ నిర్మాణం సాధ్యం



కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 07/అక్షరం న్యూస్: గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని మహాత్మా గాంధీ పేర్కొన్నట్లుగా, గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి సాధించి ఆదర్శ గ్రామాలుగా రూపుదిద్దుకోవాలంటే ప్రతి గ్రామస్థుడి భాగస్వామ్యం అత్యంత అవసరమని జమ్మికుంట బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన అన్నారు. శుక్రవారం రోజున జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో 'ఆదర్శ గ్రామం -- ఆవశ్యకత' అంశంపై మినీ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీని ఏర్పాటు చేశారు. సమిష్టి నిర్ణయాలు, ప్రజల చురుకైన భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి లక్ష్యాలను సాధించవచ్చని పబ్బు సులోచన పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ మక్కమల్ల తిరుమల--వెంకటేష్ మాట్లాడుతూ, బాలవికాస సంస్థ తమ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఎంపిక చేయడం సువర్ణావకాశమని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజాప్రతినిధులు, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులందరితో కలిసి గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఉపసర్పంచ్ కస్తూరి శ్రీనాథ్ మాట్లాడుతూ, బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఎంపిక చేయడం ఆనందదాయకమని, గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్లు కె. సుమలత, ఏ. స్వాతి, ఆసియా, కారోబార్ లింగమూర్తి, పంచాయతీ కార్యదర్శి అంజిరెడ్డి, వార్డు సభ్యులు సురేష్, సాయిరాం, హసీనా, శ్రీనివాస్, సాగరిక, కళ్యాణి, రాజమణి, శశివదన, ఆంజనేయులు, చంద్రమౌళి, రాజు, ఆశా వర్కర్లు, సీఏలు, అంగన్వాడీ టీచర్లు, యువజన నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓబిసి రిజర్వేషన్ల ప్రదాత బిందేశ్వర ప్రసాద్ మండల్ యాదవ్

- **బిపి మండల్ యాదవ్ కు నివాళులర్పించిన మల్లి బాబు యాదవ్**



ఖమ్మం జిల్లా/వైరా ఆగస్టు 7 ( అక్షరం న్యూస్)

భారతదేశ చరిత్రలో ఓబీసీలకు ఆగస్టు 7వ తారీకు ఒక సువర్ణ అధ్యాయానికి నాంది పలికిందని, దానికి స్ఫూర్తి ప్రదాత బిందెశ్వర్ ప్రసాద్ మండల్ యాదవ్ అని, ఆ మహనీయుని వల్లనే ఓబీసీల తలరాతలు మారడం జరిగిందని, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అభివర్ణించారు. మండల్ రిజర్వేషన్ డే సందర్భంగా కామేపల్లి మండలం పండితాపురం లో బిందెశ్వర్ ప్రసాద్ మండల్ యాదవ్ చిత్రపటానికి మల్లి బాబు యాదవ్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 7వ తారీకు ను సామాజిక న్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని, దీనికి ప్రధాన వ్యక్తి బిందెశ్వర్ ప్రసాద్ యాదవ్ కోట్లాది వెనుకబడిన వర్గాల జీవితాలలో వెలుగు నింపిన మహా నాయకుడు అని, తన జీవితమంతా రాజకీయ అధికారం కోసం కాకుండా ఓ బి సి,ఎస్ సి ఎస్ టి వర్గాల కు సమాన అవకాశాలు కల్పించాలని పోరాటం చేసిన మహాయోధుడని, ఆ పోరాటానికి ఫలితంగా 1990 ఆగస్టు 7వ తారీఖున నాటి ప్రధాని విపి సింగ్ హయాంలో ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని, ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, ఎంపీగా,కేంద్ర మంత్రిగా పనిచేసినప్పటికీ నిత్యం బడుగు బలహీన వర్గాల పక్షాన పోరాడి రిజర్వేషన్లు సాధించారు. అంతకుముందు ఏ నాయకుడు చేయని విధంగా దేశమంతటా పర్యటించి బడుగు బలహీన వర్గాల స్థితిగతులను గమనించి దేశంలో 52 శాతం పైగా ఉన్న బీసీలకు రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందని కేంద్రానికి నివేదిక ఇవ్వడం జరిగిందని, ఒక వ్యక్తి తన కోసం కాకుండా సమాజం కోసం బ్రతికారని, అలాంటి బీపీ మండల్ యాదవ్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్, కొమ్మి నేపల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ మేకల మల్లికార్జునరావు, ఓబీసీ జిల్లా నాయకులు చల్ల మల్లయ్య, మండల కాంగ్రెస్ నాయకులు షేక్ రబ్బానీ పాషా, శీలం పుల్లయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, గుగులోతు రవి, జక్కంపూడి వెంకటేశ్వర్లు, బండి ఉపేందర్, ధరావత్ హరిచంద్ర, మేకల లక్ష్మీనారాయణ, భూక్య వీరన్న, బానోతు లక్ష్మ, దేరంగుల తిరపయ్య, రామారావు, తురక బిక్షం, చల్ల చిన్న మల్లయ్య, పగిడిపల్లి రాములు, మొగిలి శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందకుంట మండల అభివృద్ధిపై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విస్తృత స్థాయి సమీక్ష



- **కేసీఆర్ ఉన్నప్పుడు 24 గంటల కరెంట్ వచ్చేది.. ఇప్పుడు కేవలం 12 గంటలే ఎలా వస్తుంది? : ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

కరీంనగర్/ఇల్లందకుంట/ఆగస్టు 07/అక్షరం న్యూస్:

ఇల్లందకుంట మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులతో విస్తృత స్థాయి అభివృద్ధి సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, వ్యవసాయం, మిషన్ భగీరథ, విద్య, వైద్యం, విద్యుత్, సంక్షేమ పథకాల అమలుపై శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా విద్యుత్ సరఫరాపై ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 24 గంటల కరెంట్ సరఫరా జరిగేదని, ఇప్పుడు కేవలం 12 గంటలే కరెంట్ ఎలా వస్తుందని అధికారులను ప్రశ్నించారు. రైతులకు, ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. యూరియాను యాప్ ద్వారా కాకుండా నేరుగా షాపుల ద్వారా రైతులకు అందించాలని, అన్ని షాపుల్లో యూరియా అందుబాటులో ఉంచి రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని అధికారులను ఆదేశించారు. న్యూట్రిషన్ కిట్లు ప్రారంభించాలి.. అర్హులకు అందేలా చూడాలి అని తీర్మానం చేసారు ఎనినో ప్రభావంతో ప్రాజెక్టుల్లో డెడ్ లెవల్ నీరు ఉందని, దీంతో తాగు, సాగునీటికి ఇబ్బందులు ఏర్పడే పరిస్థితి ఉందన్నారు. కన్నెపల్లి పంపులను వెంటనే ఆన్ చేసి నీటిని ఎత్తిపోయాలని సమావేశంలో తీర్మానం చేశారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కూడా ఇసుక అందుబాటులో లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని, గ్రామ స్థాయిలో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో అర్హుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరగాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, కోడిగుడ్డు, భోజనం నాణ్యతగా అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అలాగే న్యూట్రిషన్ కిట్లను ప్రారంభించి అర్హులకు అందించాలని సమావేశంలో తీర్మానం చేశారు. మండలంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అలాగే రాచపల్లి--బూజునూర్, టేకుర్తి తదితర గ్రామాలకు సంబంధించిన దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమం లో మండల తహసిల్దార్, మండల అభివృద్ధి అధికారి, మండల అధికారులు, మండలంలోని గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# పిల్లలను ఫోన్‌కు దూరంగా ఉంచాలి



- **డాక్టర్ బండి శృతి**
- **నషా ముక్త్ భారత్ పోస్టర్ ఆవిష్కరణ**

కరీంనగర్/హుజురాబాద్/ఆగస్టు 07/అక్షరం న్యూస్:

ప్రస్తుత సమాజంలో జీవితంలో ఫోన్ ఒక భాగమైందని కానీ ఫోను ఎంత వాడాలో అంతవరకే పరిమితం చేసుకోవాలని పసిపిల్లలను దూరంగా ఉంచాలని స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ బండి శృతి సూచించారు. బ్రహ్మకుమారిస్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం హుజరాబాద్ పట్టణంలోని బ్రహ్మకుమారి సెంటర్లో నషా ముక్త్ భారత్ అభియాన్ అనే పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ శృతి మాట్లాడుతూ.. నేటి సమాజంలో పసిపిల్లలు చాలావరకు ఫోనుకు ఆకర్షితులు అవుతున్నారని దీనిని తల్లిదండ్రులు కట్టడి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. పసిపిల్లలు ఫోన్ చూడటం వల్ల మెదడుపై తీవ్ర ప్రభావం పడుతుందని, వారిలో సృజనాత్మకత లోపిస్తుందని తెలిపారు. గర్భిణీ స్త్రీలు కూడా సాధ్యమైనంత వరకు ఫోనుకు దూరంగా ఉండాలన్నారు. మంచి పుస్తకాలు చదవడంతో పాటు సంగీతం వింటే పుట్టబోయే బిడ్డలు జ్ఞానంతో జన్మిస్తారని అన్నారు. భారతదేశం ఒక జ్ఞాన సంపన్నమైన దేశం అని ఈ ఫోన్ వాడటం వల్ల అలాంటి జీన్స్ నశించే ప్రమాదం ఉందన్నారు. ప్రతి ఒక్కరు అవసరమైతే తప్ప ఫోన్కు దూరంగా ఉండాలని సూచించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటే ఆరోగ్యకరంగా ఉంటామన్నారు. సెంటర్ ఇన్చార్జ్ బికే శ్రీవాణి మాట్లాడుతూ.. బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో దేశంలో 10 కోట్ల వ్యసన విముక్తి ప్రతిజ్ఞల మహా ఉద్యమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఆరోగ్యకరమైన జీవితం కోసం, సామరస్య కుటుంబం, ఉజ్వల భవిష్యత్తు, అభివృద్ధి చెందిన దేశం కోసం ప్రతి ఒక్కరూ వ్యసన విముక్తి ప్రతిజ్ఞ చేయాలని కోరారు. యోగ జీవన విధానాన్ని అవలంబించి ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని సూచించారు. మాదకద్రవ్య రహిత దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతతో ముందుకు సాగాలన్నారు. అనంతరం సెంటర్ కు వచ్చిన ప్రతి ఒక్కరిచే వ్యసన విముక్తి ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా మండలంలోని కందుగుల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల, వివేకవర్ధిని పాఠశాలల్లోని విద్యార్థులకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గుంటి రాజయ్య శివరాత్రి, ఈశ్వరయ్య, నర్సింగం చౌదరి, జ్యోతి రాణి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# 9 వ తారీఖున వైరా మండలంలో జరుగు ప్రజా చైతన్య యాత్రను జయప్రదం చేయండి..

- **సిపిఐ మండల కార్యదర్శి యమాల గోపాలరావు**



ఖమ్మం జిల్లా/ వైరా టౌన్ ఆగస్టు 7 (అక్షరం న్యూస్)

వైరా- కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు పూర్తయింది. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ప్రతి కుటుంబానికి 15 లక్షల రూపాయలు నగదు ఏస్తామని చెప్పినాడు. రైతులకు గిట్టుబాటు ధర వస్తువులు ధరలు తగ్గింపు తదితర వాగ్దానాలు ఇప్పటివరకు ఏమి అమలు కాలేదు. ఈ కాలంలోమన దేశ విదేసి అప్పు 55 లక్సల కోట్ల నుండీ 21.7 లక్షల కోట్లకు జరిగింది.

ప్రపంచ మానవ అభివృద్ధిలో మన దేశం 130 స్థానానికి దిగజారిపోయింది. మన దేశానికి స్వతంత్రం వచ్చినప్పటి నుండి ప్రజల త్యాగాలతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలు బంగారు వాసు వంటి నవరత్నాల కంపెనీలు సహజ వనరులు విమానాశ్రయాలు ఓడరేవులు ఎల్ఐసి లు రైలు రైల్వేస్టేషన్లో విద్యుత్ సంస్థలు పెట్టుబడిదారులకు కారు సబకగా కట్టబెడుతున్నారు. కమ్యూనిస్టు పార్టీ పోరాటాల ఫలితంగా జాతీయం చేసిన ప్రభుత్వ రంగ బ్యాంకులో వరకు దేశ రక్షణ పరిశ్రమల సైతం ప్రైవేటుపరం చేస్తూ దేశ రక్షణ కు ప్రమాదం తలపెడుతుందన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాల్లో కార్మిక రంగాన్ని నిలువు దోపిడీ చేస్తున్నారు. ఫలితంగా కుబేరులు సంఖ్య వారి ఆస్తులు పెరుగుతుంటే మరో ప్రక్క పేదరికం నిరుద్యోగం విలయతాండవం చేస్తుంది. అన్ని రంగాల్లో ప్రైవేటీకరణ వేగవంతం అవుతుంది. సామాన్యులకు విద్యా వైద్యం ఏ మాత్రం అందుబాటులో లేదు. సగటు మానవుని జీవితం దుర్భరమవుతుంది రైతులకు కార్మికులకు కార్పొరేట్ పెట్టుబడులను బానిసలుగా మార్చి రైతు వ్యతిరేక మూడు నెలల చట్టాలను తెచ్చారు. ప్రకటించారు కానీ దొడ్డి దారిన అమలు చేస్తూనే ఉన్నారు. వంద సంవత్సరాల సుదీర్ఘ పోరాటాల త్యాగాలతో ఆరోగ్యం కార్మిక వర్గం సాధించుకున్న 44 సంక్షేమ హక్కుల చట్టాలను రద్దుచేసి కొత్తగా నాలుగు లేబర్ కోడులు తీసుకొచ్చినారు. అందువలన కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోయింది మనదేశంలో 14 కోట్ల మంది పేద లకు ఉపాధి హామీ కల్పించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని రద్దుచేసి వి బి జి రాంజీ అనే కొత్త పథకాని తెచ్చి పేదల ఉపాధి కి వేసారూ పెట్టినారు.

కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రశ్నించిన వారికి సమాధానం చెప్పకుండా వారిపై దేశద్రోహ కేసులు పెట్టి మతం రంగు పుని సమస్యలను పక్కదారి పట్టించే పాపం గడుపుతున్నారు. బిజెపి పాలనలో అవినీతి ఆశ్రిత పక్షము అవధులు దాటి రాజ్యమేలుతుంది. విద్య వైద్యం నీట్ పరీక్ష ఈ పేపర్ ని లీక్ చేసి 23 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన ఘనత బిజెపి. ఉద్యమానికి వామపక్ష పార్టీలు విద్యార్థి యువజన సంఘం వామపక్ష పార్టీలలు మద్దతునిచ్చాయి. చివరికి బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం వారి తప్పిదాన్ని తెలుసుకొని తలవం విద్యామంత్రిరాజీనామా చేసినారు ఇది విద్యార్థి యువజన పోరాటానికి విజయంకేంద్ర బీజేపీ ప్రభుత్వవిధానలను మన దేశం లో నే అన్ని తరగతుల ప్రజలు త్రివరంగా నష్టపోతున్నారు ఇంకా ఈ ప్రభుత్వాన్ని భరించే పరిస్థితి లేదు ప్రజల జీవితాలు మెరుగైన పరిస్థితి రావాలంటే మార్పు అవసరం అలాంటి మార్పు కోసం దేశవ్యాప్తంగా ప్రజా చైతన్య యాత్ర జిల్లాలో జరుగుతున్న సందర్భంగా ఈ నెల 9వ తారీఖున మధ్యాహ్నం రెండు గంటలకు వైరా మండలంలో పాలడుగు, గొల్లెంపహాడ్, గొల్లపూడి, తాటిపూడి, వైరా పట్టణం,దిద్దుపూడి మజరుగుతుంది. ఈ యాత్ర లో జాతీయ సమితి సభ్యులు ఉమ్మడి జిల్లా సమన్వయకర్త భాగం హేమంతారావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి ల తొ పాటు వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ యర్రబాబు, నాయకులు దొండపాటి రమేష్, జిల్లా కార్యవర్గ కౌన్సిల్ సభ్యులు పాల్గొంటున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ‘కొరియన్ కనకరాజు’కు అదిరిపోయే ఆరంభం




వరుణ్ తేజ్ హీరోగా నటించిన హారర్ కామెడీ ఎంటర్‌టైనర్ ‘కొరి యన్ కనకరాజు’ బాక్సాఫీస్ వద్ద శుభారంభం చేసింది. వినూత్నమైన ప్రచారంతో విడుదలకు ముందే మంచి హైప్ సంపాదించుకున్న ఈ చిత్రం, ఇప్పుడు బలమైన అడ్వాన్స్ బుకింగ్స్, ప్రీమియర్ షోల నుంచి వచ్చిన మంచి టాక్‌తో మంచి వసూళ్ల దిశగా దూసుకెళతోంది. వరుస పరాజయాల తర్వాత వరుణ్ తేజ్ కెరీర్‌కు ఈ సినిమా విజయం అత్యంత కీలకంగా మారింది. సినిమాపై ప్రేక్షకుల్లో ఉన్న ఆసక్తికి అడ్వాన్స్ బుకింగ్స్ అద్దం పట్టాయి. ముఖ్యంగా చివరి 24 గంటల్లో టికెట్ల అమ్మకాలు భారీగా పెరిగాయి. ప్రముఖ ఆన్‌లైన్ టికెటింగ్ ప్లాట్‌ఫామ్ బుక్‌మైషోలో మాత్రమే సుమారు 33 వేలకు పైగా టికెట్లు అమ్ముడవడం విశేషం. దీనికి తోడు విడుదలకు ముందు రోజు హైదరాబాద్ సహా పలు నగరాల్లో ఏర్పాటు చేసిన పెయిడ్ ప్రీమియర్ షోలకు అద్భుతమైన స్పందన లభించింది. చాలా షోలు హౌస్‌ఫుల్ కాగా, సినిమా చూసిన ప్రేక్షకులు సోషల్ మీడియా వేదికగా ప్రశంసలు కురిపిస్తున్నారు. ముఖ్యంగా వరుణ్ తేజ్ కామెడీ టైమింగ్, ఆయన నటన సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. సినిమాలోని కొన్ని కామెడీ సన్నివేశాలు థియేటర్లలో కడుపుబ్బా నవ్విస్తున్నాయని, హారర్‌తో కూడిన వినోదం బాగా వర్కౌట్ అయిందని పాజిటివ్ ఫీడ్‌బ్యాక్ వస్తోంది. ప్రమోషన్ల సమయంలో వరుణ్ తేజ్ వ్యక్తం చేసిన ధీమాకు తగ్గట్టుగానే సినిమా ఉందని ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద పెద్ద సినిమాల నుంచి గట్టి పోటీ లేకపోవడం కూడా ‘కొరియన్ కనకరాజు’కు కలిసొచ్చే అంశంగా ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ సానుకూల పరిస్థితుల్లో తొలి వారాంతంలో సినిమా భారీ వసూళ్లను నమోదు చేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మొత్తంగా మంచి బజ్, పాజిటివ్ టాక్‌తో మొదలైన ‘కొరియన్ కనకరాజు’ వరుణ్ తేజ్‌కు చాలా కాలంగా ఎదురుచూస్తున్న విజయాన్ని అందిస్తుందో లేదో చూడాలి.

## విడుదలైన ‘ది ప్యారడైజ్’ టీజర్




టాలీవుడ్ హీరో నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకె క్కుతున్న ‘ది ప్యారడైజ్’ సినిమా నుంచి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న టీజర్ విడుదలైంది. షూటింగ్ చివరి దశకు చేరుకున్న వేళ వచ్చిన ఈ టీజర్ సోషల్ మీడియాలో మంచి స్పందన అందుకుంటోంది. టీజర్‌లో నాని ఇప్పటివరకు కనిపించని మాస్ లుక్‌లో కనిపించారు. యాక్షన్ సన్నివేశాలు సినిమాపై అంచనాలను మరింత పెంచేలా ఉన్నాయి. చేతి నిండా బ్లేడ్లు పట్టుకుని కనిపించే సన్నివేశం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ‘దిష్టంతా పోవాలే’ అంటూ నాని చెప్పిన డైలాగ్ అభిమానులను బాగా ఆకట్టుకుంటోంది. టీజర్‌కు అనిరుధ్ అందించిన నేపథ్య సంగీతం మరో హైలెట్‌గా నిలిచింది. ప్రతి యాక్షన్ సీన్‌కు తగ్గట్టుగా వచ్చిన బీజీఎం టీజర్‌కు మరింత బలం తీసుకొచ్చింది. విజువల్స్ కూడా ఆకట్టుకునేలా ఉన్నాయి. ఈ సినిమాలో నాని సరసన కాయాదు లోహర్ కథానాయికగా నటిస్తున్నారు. టీజర్‌కు వస్తున్న స్పందనతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ‘ది ప్యారడైజ్’ వచ్చే నెల 24న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

## బిగ్ బాస్’లోకి సాధనా నాయుడు!?



బిగ్గెస్ట్ రియాలిటీ షోగా పాపులర్ అయిన ‘బిగ్ బాస్’ ఇప్పుడు పదో వసంతంలోకి అడుగుపెడు తోంది. ఇప్పటికే తొమ్మిది సీజన్లను అత్యంత విజయవంతంగా పూర్తి చేసుకున్న ఈ రియా లిటీ షో, ఇప్పుడు ‘బిగ్ బాస్ 10: దశావతారం’ అనే ఆసక్తికరమైన కాన్సెప్ట్‌తో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు ముస్తాబవు తోంది.ప్రతి సీజన్ లో సినిమా ప్రమోషన్స్, టాలీవుడ్ తారల సందడితో కోలాహలంగా మారే బిగ్ బాస్ వేదిక, ఈసారి పదింతల వినోదాన్ని పంచేందుకు సిద్ధమైంది. బిగ్ బాస్ 10కు సంబంధించి గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఎన్నో ఊహాగానాలు బయటకొస్తున్నాయి. ఈ క్రమంలోనే ఈ సారి బిగ్ బాస్ హౌస్ లోకి ఓ హాట్ లేడీ ఎంట్రీ ఇస్తున్నట్లు తెలుస్తోంది.ఆమె పేరు సాధనా నాయుడు. సోషల్ మీడియాలో తన ప్రత్యేకమైన కంటెంట్‌తో గుర్తింపు తెచ్చుకున్న ఇన్‌ఫ్లూయెన్సర్లలో ఈమె ఒకరు. ఫ్యాషన్, బ్యూటీ, లైఫ్‌స్టైల్, ట్రావెల్‌తో పాటు రోజువారీ జీవితానికి సంబంధించిన ఆసక్తికర మైన వీడియోలు, ఫోటోలు పంచుకుంటూ ఆమె సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్‌ను సంపాదించుకున్న ఈ పిల్ల ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వంటి వేదికల్లో సందడి చేస్తుంటుంది.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- పాలనలో రాజకీయాలకు తావులేదు..
- ఆగస్టు 15 నుంచి ఆసరా పింఛన్లు..
- తిరుమలాయపాలెంలో రూ. 7.00 కోట్ల పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన...



ఖమ్మం జిల్లా/ఖమ్మం టౌన్ ఆగస్టు 7( అక్షరం న్యూస్) తిరుమలాయపాలెం : అర్హతే ప్రామాణికంగా కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన తిరుమలాయపాలెం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా తిప్పారెడ్డిగూడెం నుంచి రాకాసితండా వరకు రూ. 2.10 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు, రాజారాం నుంచి తుమ్మగూడెం వరకు రూ. 4.50 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే హైదర్ సాయిపేట, పాతర్లపాడు గ్రామాల్లో రూ. 20 లక్షల చొప్పున అంచనా వ్యయంతో నిర్మించనున్న పంచాయతీ భవనాలకు భూమిపూజ నిర్వహించారు.

### సమగ్ర అభివృద్ధే ధ్యేయం..

ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రభుత్వం సమపాళ్లలో పరుగులు తీయిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల స్వరూపాన్ని మార్చేందుకు భారీగా నిధులు కేటాయిస్తున్నామని వెల్లడించారు. తిప్పారెడ్డిగూడెం అభివృద్ధికి ఇప్పటివరకు రూ. 35.55 కోట్లు, హైదర్ సాయిపేటకు రూ. 37 కోట్లు, పాతర్లపాడుకు రూ. 29.25 కోట్లు, రాజారాం గ్రామానికి రూ. 8.48 కోట్లు మంజూరు చేసి వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించామన్నారు. రైతాంగానికి మద్దతు ధరతో పాటు వరికి క్వింటాలుకు రూ. 500 బోనస్, ఎకరాకు రూ. 6 వేల రైతు భరోసా జమ చేశామని గుర్తుచేశారు.

### ఇందిరమ్మ ఇళ్లు పారదర్శకం..

పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా విడతల వారీగా 8 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఎవరికీ ఒక్క రూపాయి చెల్లించాల్సిన అవసరం లేదని, పూర్తి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. ప్రతి సోమవారం క్షేత్రస్థాయి

ప్రగతి ఆధారంగా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే బిల్లులు జమ చేస్తామని స్పష్టం చేశారు. త్వరలోనే రెండో విడత ప్రొసీడింగ్స్ అందజేస్తామన్నారు. ఆగస్టు 15 నుంచి నూతన ఆసరా పింఛన్ల మంజూరు ప్రక్రియ ప్రారంభమవుతుందని ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ వెంకట్‌రెడ్డి, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, డిపిఓ వినోద్‌మార్, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ విల్సన్, ఎంపీడీఓ సిలార్ సాహెబ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# చనిపోయాకా గుర్తుండేలా బ్రతకడమే గొప్ప జీవితం

- కన్నేటి వెంకన్న సేవలు చిరస్మరణీయం
- పొంగులేటి..
- మంగళగూడెంలో విగ్రహావిష్కరణ.. ఘనంగా ద్వితీయ వర్ధంతి..



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్ ఆగస్టు 7(అక్షరం న్యూస్) ఖమ్మం రూరల్ : ఈ భూమిపై పుట్టిన ప్రతి ఒక్కరూ ఏదో ఒకరోజు మరణించక తప్పదని, అయితే చనిపోయిన తర్వాత కూడా సమాజం తలుచుకునేలా, ప్రజల గుండెల్లో నిలిచిపోయేలా జీవించడమే అత్యున్నతమైన జీవితమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెం గ్రామంలో శుక్రవారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు స్వర్గీయ కన్నేటి వెంకన్న రెండో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వెంకన్న విగ్రహాన్ని మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. అంతకుముందు గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని కూడా మంత్రి ఆవిష్కరించారు.పదిమందికీ మేలు చేయడమే అసలైన సంపాదన : మంత్రి పొంగులేటి..“మానవ జన్మలో సంపాదించే ఆస్తిపాస్తుల కంటే, నలుగురికి చేసిన సాయం, సంపాదించుకున్న అభిమానమే శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు. కన్నేటి వెంకన్న తన జీవితాంతం ప్రజల కోసమే తపించారని కొనియాడారు. ఏ కష్టం వచ్చినా ‘నేనున్నానంటూ’ నిలబడ్డారని, అందుకే ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన రూపం విగ్రహమై ఈ ఊరిలో నిలిచిందన్నారు. ఆయన చూపిన సేవా మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కన్నేటి వెంకన్న కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాలడుగు రెవిన్యూ గ్రామానికి రీ-సర్వే వరం

- భూముల రికార్డులకు శాశ్వత భరోసా..
- నాలుగు విడుతల్లో రీ-సర్వే..
- ప్రజలంతా పూర్తి సహకారం అందించాలి..
- వైరా తాసిల్దార్ సురేష్ బాబు



ఖమ్మం జిల్లా/వైరా టౌన్ ఆగస్టు 7 (అక్షరం న్యూస్ ) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూముల రీ-సర్వే కార్యక్రమానికి వైరా మండలం పాలడుగు రెవిన్యూ గ్రామం ఎంపిక కావడం గ్రామ ప్రజలకు అరుదైన అవకాశమని వైరా తాసిల్దార్ సురేష్ బాబు పేర్కొన్నారు. రీ-సర్వే ద్వారా భూముల హద్దులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఖరారవడంతో పాటు, భూ రికార్డుల్లో కచ్చితత్వం పెరిగి భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందన్నారు. రీ-సర్వే ప్రక్రియను నాలుగు విడుతలుగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ంప్రతి దశలో భూ యజమానులు అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. సర్వే బృందాలు గ్రామానికి వచ్చిన సమయంలో సంబంధిత భూముల వద్ద యజమానులు తప్పనిసరిగా హాజరై, పాత పట్టాలు, రిజిస్ట్రేషన్ పత్రాలు, పహాణీలు, ఇతర భూ రికార్డులను అందుబాటులో ఉంచాలని సూచించారు. రీ-సర్వేతో భూముల వివరాలు ఖచ్చితంగా నమోదు కావడంతో భవిష్యత్తులో యాజమాన్యానికి సంబంధించిన వివాదాలు, హద్దుల సమస్యలు గణనీయంగా తగ్గే అవకాశముందని ఎమ్మార్వో వివరించారు. సర్వే సందర్భంగా ఏవైనా సందేహాలు లేదా అభ్యంతరాలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.పాలడుగు గ్రామం రీ-సర్వేకు ఎంపిక కావడం గ్రామానికి ప్రత్యేక గుర్తింపని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సురేష్ బాబు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలందరి సహకారంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాలడుగు గ్రామ సర్పంచ్ గద్దల నరసింహారావు, గ్రామ కార్యదర్శి వేము కిరణ్ కుమార్,జిపిఓ ఉపేందర్, సర్వేయర్ లక్మి కుమారి, ఆర్ఐ శ్రీనివాసచారి, నాయకులు పొట్టపల్లి శ్రీనివాసరావు,శీలం చైతన్య రెడ్డితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609